నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 24 అక్టోబర్ 2024 | పేజీలు 8

# ఏపీకి మరోసారి తుఫాన్ ముప్పు..

## ఐఎండీ హెచ్చరిక



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఏపీకి తుఫాను ప్రభావం పొంచి ఉంది. ఐఎండీ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం పశ్చిమ – వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా బలపడింది. 23వ తేదీకి తుపానుగా మారే అవకాశం ఉంది. దీని ప్రభావంతో 24, 25న శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 40-60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి.

■ 1.10 ఎకరాల

# దొరువు ఆక్రమణ



- రూ.కోట్ల విలువ దొరువులో అక్రమ నిర్మాణాలు
- గత ప్రభుత్వంలో ఎన్నో ఫిర్యాదులు
- పట్టించుకోని అధికారులు

వివరాలు 02లో



# గండిపాళెంలో 12 అడుగుల నీటి నిల్వ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయం నీటి మట్టం 12 అడుగులకు చేరినట్లు జలవనరుల శాఖ డీఈ కె.చంద్ర మౌళి బుధవార తెలిపారు. జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 35 అడు గులు కాగా ఇటీవల కురిసిన వర్షాలకు జలాశయం పైతట్టు ప్రాంతాల నుంచి వస్తున్న వరద కారణంగా 4 అడుగులు ఉన్న నీటిమట్టం 12 అడుగులకు చేరిందని తెలిపారు.

## ఇళ్ల మధ్య మద్యం దుకాణం

# పెల్లుబికిన నిరసనలు



**నెల్లూరు / నవాబుపేట / మేజర్‌న్యూస్ :**

నెల్లూరు 16వ డివిజన్‌లో స్కూలు, జనావా సాల మధ్య.. మద్యం షాపు ఏర్పాటును నిరసిస్తూ.. మహిళలు చేస్తున్న ధర్నాలో వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. నెల్లూరు నగరం లోని 16వ డివిజన్ జగదీష్ నగర్‌లో జాతీయ రహదారి వద్ద మద్యం షాపు ఏర్పాటును నిరసిస్తూ.. స్థానిక మహిళలు ధర్నా చేపట్టారు. మహిళలు చేస్తున్న ధర్నాకు మద్దతుగా.. వైసీపీ నాయకులతో కలిసి, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అక్కడకి వెళ్లి మహిళలకు, సంఘీభావం తెలియజేశారు. వారి కష్టాలలో కలిసి నడిచేందుకు సిద్ధంగా ఉన్నా మని, వారి పోరాటానికి వారికి అండగా ఉండేందుకు వైసీపీ పూర్తి మద్ద తు తెలియజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిన మద్యం పాలసీ వలన మద్యం షాపులు సంఖ్య పెరిగి పోతున్నాయన్నారు. అధిక సంఖ్యలో మద్యం షాపులు ఏర్పాటు చేయడాన్ని ప్రజలు నిరసిస్తూ.. ఎక్కడికక్క డ మహిళలు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జగ దీష్‌నగర్‌లో జనావాసా లు, స్కూళ్ళ మధ్య.. మద్యం షాపు ఏర్పాటు చేయడం సరికాద న్నారు. నిత్యం రద్దీగా ఉండే మెడికవర్ హాస్పిటల్ జాతీయ రహదారి కూడలి వద్ద మద్యం షాపు ఏర్పాటు చేస్తే, అటు స్థానిక మహిళలు, విద్యార్థులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. జాతీయ రహ దారి కూడలి కావడంతో మద్యం షాపు ఏర్పా టుతో ప్రమాదాలు పెచ్చు మీరే అవకాశం ఉందన్నారు. మద్యం షాపులకు తాము కానీ, తమ పార్టీ




-మిగతా 2లో

# టిడ్కో చైర్మన్‌గా అజయ్ బాధ్యతల స్వీకరణ

## శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ టిడ్కో చైర్మన్‌గా వేములపాటి అజయ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం గుంటూరులోని టిడ్కో కార్యాలయంలో చైర్మన్‌గా అజయ్ బాధ్యతలు అందుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ పుష్పగుచ్ఛం అందించిన ఎంపీ.. మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. నెల్లూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి ఆయన విశేష సేవలు అందించా రన్నారు. టిడ్కో సంస్థను బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు అజయ్ న్యాయం చేస్తారన్న నమ్మకం ఉందన్నారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు త్వరితగతిన అందించి వారిలో సంతోషం

-మిగతా 2లో

## ఆహార భద్రతలో నిర్లక్ష్యం వహిస్తే..

# హోటల్ సీజ్ చేస్తాం !



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని పలు హోటళ్లపై అధికారులు తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా నగరంలోని ఆచారి వీధిలో ఉన్న హోటల్ రియాజ్‌ను జిల్లా ఫుడ్ కంట్రోలర్ అధికారి వెంకటేశ్వరరావు, ఫుడ్ సేఫ్టీ అధికారిని నీరజ.. వారి సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో హోటల్లోని వంటశాలను, హోటల్లో ఉపయోగించే పలు ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం పలు శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆహార భద్రతా నిబంధనలకు అనుకూలంగా హోటళ్ల నిర్వాహకులు

-మిగతా 2లో

# భూ కబ్జాల పార్టీ వైసీపీనే !

## టీడీపీ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్




**నెల్లూరు /నవాబుపేట / మేజర్‌న్యూస్ :** ప్రజల ఆస్తులు కాపాడే పార్టీ తెలుగుదేశం అని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి గ్రహించాలని, తెలుగుదేశం జెండా దిమ్మె వేస్తే.. మీకెందుకంత టెన్షన్, మీరు జెండా వేస్తే పార్టీ కార్యక్రమం, మేము జెండా వేస్తే అక్రమణా.. పంట కాలువలు కబ్జా చేసి ఆక్రమించింది వైసీపీనేనని, మీవాళ్ళు అక్రమిస్తే మేము కోర్టులకు వెళ్లి అడ్డుకున్నామని, ఎవరు స్థలాలు ఆక్రమణలు చేయాలన్నా మంత్రి నారాయణ ఒప్పుకోరు.. అని, నారాయణ నేతృత్వంలో నెల్లూరు ప్రశాంత వాతావరణంలో మంచి నగరంగా తయారు అవుతోందని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 13వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మె కడుతుంటే ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ఆక్రమణలకు పాల్పడుతుందంటూ గ్రీవెన్స్‌లో మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేయడాన్ని ఆయన ఖండించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆక్రమణల పార్టీ అంటేనే వైసీపీ అని, మీ పార్టీ ఐదేళ్లలో నగరంలో ఎన్ని ఆక్రమణలు చేసిందో ప్రజల్ని అడిగితే చెప్తారన్నారు. ఈ 13వ డివిజన్లోనే పంట కాలవలను పూడ్చేసి ఆక్రమించిన పార్టీ మీదేనన్నారు. మీ పార్టీ నాయకులు కాలువలు పూడ్చేసి ఇల్లు నిర్మాణం చేస్తుంటే స్థానికులతో కలిసి హైకోర్టుకు వెళ్లి ఆక్రమణలను ఆపింది తామేనన్న విషయాన్ని తెలుసుకో చంద్రశేఖర్ రెడ్డి అని ఉచ్చి అన్నారు. మీరు జెండా నాటుకుంటే పార్టీ కార్యక్రమం, మేము జెండా నాటుకుంటే ఆక్రమణా అని ప్రశ్నించారు. మేము జెండా నాటిన స్థలంలో మీరు అక్రమంగా బంకులు పెడితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానికులు ఫిర్యాదు చేస్తే, మంత్రి నారాయణ దృష్టికి తెచ్చి ఆ బంకులు తొలగించింది తామేనన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ఆక్రమణల ప్రోత్సహించదన్నారు. మంత్రి నారాయణ ఎవరు ఆక్రమణలు చేసినా ఒప్పుకోరన్నారు. నెల్లూరు నగరం ప్రశాంత జీవనం ఇచ్చే నగరంగా ఉండాలన్నదే నారాయణ ఆశయం అన్నారు. మా కార్యకర్తలందరికీ కూడా అదే దిశా నిర్దేశం మంత్రి నారాయణ చేశారన్నారు. ప్రభుత్వ స్థలాలను మేము సంవత్సరాల తరబడి కంటికి రెప్పలా కాపాడబట్టే నేడు వాటర్ మూడు ట్యాంకులు వచ్చాయని, ఇంకా ఆహ్లాదకరంగా పార్కుల నిర్మాణం జరుగుతోందన్నారు. నారాయణ మంత్రిగా, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నుడా చైర్మన్‌గా, అజీజ్ మేయర్‌గా రిజర్వు స్థలాలన్ని కాపాడి ఆహ్లాదకరమైన పార్కు నిర్మాణం చేశారన్నారు. ఈ ప్రాంతంలో స్థానికులను అడగండి, ఆక్రమణలు చేసి కాలువలు ఆక్రమించింది టీడీపీనా.. వైసీపీనా.. అడిగితే ప్రజలే చెప్తారని ఉచ్చి అన్నారు. ఇకపై వైసీపీ ఆటలు సాగవు, ప్రజల ఆస్తులను కంటికి రెప్పలా కాపాడుతామని ఉచ్చి చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఇసుకను ఉచితంగా ఇస్తే ఒప్పలేని చంద్రశేఖర్ రెడ్డి తెలుగుదేశం వాళ్ళు దోచుకుంటున్నారని అంటున్నారు. చంద్రశేఖర్ రెడ్డి ఐదేళ్లు ఇసుకను దోపిడీ చేసింది ఎవరో మీకు తెలుసా.. జగనన్న లే అవుట్ల పేరుతో పెన్నానదిలో 20, 30 అడుగుల లోతు తవ్వి కోట్లాది రూపాయల ఇసుకను అక్రమ వ్యాపారం చేసి దోచుకుంది మీ పార్టీ వాళ్లు కాదా ? అని ప్రశ్నించారు. మీరా మంత్రి నారాయణను విమర్శించేది.. నారాయణ ప్రజలకు తక్కువ రవాణా ఖర్చుతో ఇసుక ఇవ్వాలని నగర ప్రాంతంలో అనేక దగ్గరలో తెచ్చుకొనే వీలు కల్పిస్తే, దారి వేయడానికి రెండు ఇళ్ళు తీసి వారికి ప్రత్యామ్నాయంగా పట్టాలు ఇచ్చి వసతి కలిపిస్తే మీరు విమర్శిస్తున్నారన్నారు. మీ పార్టీ ఇసుకను దోపిడీ చేసి దోచుకుంటే ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఉచితంగా ఇసుక ఇస్తుంటే, మీ పార్టీ విమర్శలు చేస్తే.. ప్రజలే తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు. సమావేశంలో తానే మస్తాన్, అంచూరు శ్రీనివాసులు, కాయల తిరుపతి, శ్రీకృష్ణ, శీలం మల్లి, మోహన్, పావురాల రమేష్, సుభాన్ బాషా, బీవీ లక్ష్మి, యలమంద రెడ్డి, 13, 14, 15, 16 డివిజన్ల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# 1.10 ఎకరాల దొరువు ఆక్రమణ

- రూ. కోట్ల విలువ దొరువులో అక్రమ నిర్మాణాలు
- గత ప్రభుత్వంలో ఎన్నో ఫిర్యాదులు పట్టించుకొని అధికారులు
- మైపాడు బీచ్ రోడ్ అనుకుని ఉన్న దొరువు ఆక్రమణ





**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలో నర్సాపురం గ్రామ పంచాయతీలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వంలో రీసర్వలో వచ్చిన సమస్యల పరిష్కారం చూపడమే అని అధికారులు తెలిలిపారు. ఇందుకూరుపేట మండల డిప్యూటీ తహసిల్దార్‌కు స్థానికులు అనేక ఫిర్యాదులు అందజేశారు. గత ప్రభుత్వంలో రీ సర్వే అనే పేరిట కొంత మంది అప్పటి అధికారులతో లాలూచీ పడి నరసాపురం గ్రామ పంచాయతీ పరిధిలో సీల్ రోడ్డు వద్ద ఉన్న దొరువును ఆక్రమించారని, ఇప్పుడు ఆ దొరువును రీ సర్వే చేసి యధావిధిగా ఒక ఎకరా 11 సెంట్లు భూమిని చూపించాల్సిందిగా ఫిర్యాదును డిప్యూటీ తహసిల్దార్‌కు అందజేశారు. గత ప్రభుత్వంలో దొరువును ఆక్రమించడం తోపాటు, అక్రమ నిర్మాణాలు చేశారని, ఆ నిర్మాణాలకు సంబంధించి అప్పటి మండల పరిషత్ అధికారులు నోటీసులు కూడా అందజేశారని, కానీ ఫలితం లేకుండా పోయిందన్నారు. కేవలం అధికారుల అండదండలతోనే దొరువు ఆక్రమించారనేది ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే నకిలీ అగ్రిమెంట్ కాగితాలు చూపించి అడంగల్‌లో కూడా దొరువును వారి పేరిట అక్రమంగా ఎక్కించారని తెలిపారు. వీలైనంత త్వరగా దొరువు విస్తీర్ణం ఎకరా 11 సెంట్లు యధావిధిగా చూపించి, దొరువు అక్రమణ తీసి వేసి, ఆ దొరువును కర్మకృతువులకు యధావిధిగా వాడే విధంగా ఏర్పాటు చేయాలని స్థానిక తెలుగుదేశం నాయకులు బట్టేపాటి సురేష్ నాయుడు, గంపల అనిల్‌కుమార్, స్థానికులు ఫిర్యాదు అందజేశారు. దీనికి డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ.. రీ సర్వే చేయించి, ఇందులో ఎటువంటి అక్రమాలున్నా, వీలైనంత త్వరగా అక్రమణను తొలగిస్తామని తెలియజేశారు.

## టిడ్కో చైర్మన్‌గా అజయ్ బాధ్యతల స్వీకరణ


(మొదటి పేజీ తరువాయి)

నింపాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, వేమిరెడ్డి సోదరులు కోటారెడ్డి, ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**గురువు శాఖలో పని చేయడం అదృష్టం : అజయ్‌కుమార్**

రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి తనకు గురువుని, ప్రస్తుతం అదే శాఖలో తాను రాష్ట్ర టీడ్కో చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టడం అదృష్టమని వేములపాటి అజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ఏపీ టిడ్కో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వేములపాటి అజయ కుమార్‌కు మంత్రి పొంగూరు నారాయణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన గురువు నారాయణ అంటే ప్రత్యేక అభిమానమన్నారు. నారాయణ దగ్గర చదువుకుని ఆయన శాఖలో పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.

## టిడ్కో చైర్మన్‌కు అభినందనలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ టిడ్కో చైర్మన్‌గా వేములపాటి అజయ్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు అభినందనలు తెలియజేశారు. విజయవాడలోని ఆయన కార్యాలయంలో పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టిడ్కో చైర్మన్‌గా పేద ప్రజలకు మరింతగా సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆహార భద్రతలో నిర్లక్ష్యం వహిస్తే.. హెూటల్ సీజ్ చేస్తాం !



(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అలాగే బృందావనంలోని గణేష్ మెస్‌లో చోటు చేసుకున్న ఘటనపై కూడా తనిఖీలు నిర్వహించి, అక్కడ కూడా పలు ఆహార పదార్థాలు శాంపిల్స్‌ను సేకరించారు. యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. ఈ తనిఖీల్లో వారి వెంట ఆహార భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ల మధ్య మద్యం దుకాణం.. పెల్లుబికిన నిరసనలు !

(మొదటి పేజీ తరువాయి)

కానీ వ్యతిరేకం కాదని.. ప్రజలకు ఇబ్బంది లేనిచోట మద్యం షాపు ఏర్పాటు చేసుకుంటే ప్రజలకు ఏమీ నష్టం లేదని పేర్కొ న్నారు. నిత్యం రద్దీగా ఉండే జగదీష్ నగర్ జాతీయ రహదారి వద్ద రాత్రి 7 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు 200 బస్సుల్లో ఎంతో మంది ఇక్కడి నుంచి వెళ్లడం.. రావడం చేస్తుంటారన్నారు. ఇప్పటికైనా మంత్రి నారా యణ.. స్థానిక ప్రజల ఇబ్బందులను గుర్తించి ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటును విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, 13 డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, 50 డివిజన్ కార్పొరేటర్ గుంజి జయలక్ష్మి, వైసీపీ నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి, మాబాషా, అబ్దుల్ మస్తాన్, కరిముల్లా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పశువులు వ్యాధుల పట్ల యజమానులు అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి వైద్యం అందించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మల్లూరు గ్రామపంచాయతీలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆర్థిక సహకారంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ప్రోగ్రాం ద్వారా ఉచిత పశువైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల, డీఎల్‌డీఏ వీఏఎస్ డాక్టర్ వసంత రాయలు, వైద్య నిపుణులు డాక్టర్ రాజలక్ష్మి పశువులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన పశువులకు సంబంధించి యజమానులకు మందులు అందజేశారు. ఎదకు రాకుండా ఉన్న 26 పశువులకు వైద్యం చేశారు. 13 పశువులకు గర్భ కోశ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా 40 గేదలు, ఆవులకు చూడి వైద్య పరీక్షలు చేసి 52 పశువులకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ కార్యక్రమం గురించి పశు వైద్య అధికారులు మాట్లాడారు. పశువుల పెంపకం దారులు వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులతో మేలైన దిగుబడి




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రైతులు తమ యాజమాన్య పద్ధతులతో మేలైన దిగుబడులను పొందవచ్చని ఏవో శివనాగ ప్రసాద్ తెలిపారు బుధవారం మండలంలోని ఊటుకూరు గుండె మడగల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులు తమ పంట సాగుకు యాజమాన్య పద్ధతులను సరైన విధంగా నిర్వహిస్తూ సేంద్రియ ఎరువులను వాడుతూ మేలైన రకాలను ఉపయోగించి అధిక దిగుబడులను పొందేందుకు కృషి చేయాలని తెలిపారు. రైతులు విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడకుండా తగు మోతాదులలో ఉపయోగిస్తూ సేంద్రీయ పదార్థాలను సేంద్రియ ఎరువులను ఉపయోగించాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా పండిన పంట ఆరోగ్యకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. సందర్భంగా రైతులకు సీజన్లో అవసరమైన పచ్చిశెనగ విత్తనాలను 33 శాతం రాయితీపై వస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే వరి విత్తనాలు కావలసిన రైతులు వారి పరిధిలోని రైతు శిక్షణా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎవరికీ ఏం మోతాదులో అవసరమో తెలియజేయాలన్నారు. టార్పాలిన్ పట్టలు జింకు జిప్సం ట్రాక్టర్ పరికరాలు అవసరమైన వారి వివరాలు తీసుకొని జిల్లా కేంద్రానికి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనోహర్, జడ్పీఎన్ఆర్ సిబ్బంది రైతులు ఉన్నారు.

# టీటీడీలో సామాన్యులకు మాత్రమే రూల్స్, రెగ్యులేషన్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సరే టీటీడీ అధికారులతో పరిచయం ఉంటే చాలు స్వామి వారి దగ్గరకు నేరుగా ఎంతమందిని అయిన తీసుకొని వెళ్తారని నక్క దినేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోటోలకు ఫోజులు పరిమితులకు మించి దర్శనాలు, ప్రసాదాలు, అధికార లాంచనలు అదే సామాన్యుడికి మాత్రం మెట్లమార్గంలో నడుచుకుంటూ కష్టపడి భార్యా బిడ్డలతో నానా తంటాలు పడి తల నీలాలు సమర్పించుకొని రూములు దొరక్క క్యూలో రోజుల తడబడి వేచి ఉండి స్వామి వారిని ఒక్క గడియ కూడా కళ్ళారా దర్శించు కొనే లోపలే లాగి బయటకు నెట్టేస్తారు అధిక మొత్తంలో హుండీని నింపే సామాన్య ప్రజల పట్ల విచక్షణ లేకుండా ప్రవర్తిస్తారు, నిన్నటి రోజున మాజీ మినిస్టర్ బొచ్చ సత్యన్నారాయణ లేఖ మీద గరిష్టంగా 26 మందిని దర్శనంకి అనుమతి ఇవ్వడం టీటీడీ అధికారులకు కొత్త కాకపోవచ్చు సామాన్య ప్రజలకు మాత్రం ఇది చాలా కొత్తగా, వింతగా, విడ్డురంగా ఉంది.



# 20వ డివిజన్లో సమస్యలను పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో గిరిధర్ రెడ్డి సూచనల మేరకు 20వ డివిజన్లో 20/1 సచివాలయ పరిధిలోని వనంతోపు శివాలయం ఎదురువీధి, 20/3 సచివాలయంలోని కావేరి రెవెన్యూ నందు బుధవారం ఆ డివిజన్ కార్పొరేటర్ చేజెర్ల మహేష్ బాబు పరిశీలించారు. స్థానిక ప్రజలను అక్కడ ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డివిజన్ ప్రజలకు శానిటేషన్, త్రాగునీరు, వీధిలైట్లు మొదలైన ఏమైనా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు దారా మల్లికార్జున్, పోతురాజు రవి, పెనాక దిలీప్ రెడ్డి, గంటా డేవిడ్, దిండు మధుసూదన్ రావు, కోటయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అలపాక రవి గౌడ్ కుమారులు రాజ్ కుమార్ వివాహ 16 రోజుల పండుగ గౌరవరం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా గౌరవ గ్రామానికి చెందిన కొండూరు దయాకర్‌రెడ్డి కుమారుని వివాహం కార్యక్రమానికి హాజరు కాలేకపోయినా ఎమ్మెల్యే వారి గృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, చింతం బాబు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మెదరమెట్ల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అపార్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అపార్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ శుక్రవారం పూర్తి చేయాలని ఎంఈవో-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 1-10వ తరగతి చదివే విద్యార్థులకు అపార్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలన్నారు. యూడైస్ ప్లస్నందు డ్రాప వుట్స్ విద్యార్థుల వివరాలను పూర్తి చేయాలన్నారు. స్కూల్ కామ్‌ప్లెక్స్ రీ ఆర్గనైజేషన్ విషయంలో సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

## సాఫీగా మండల సర్వసభ్య సమావేశం

● గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. రాపూరు ఎంపీడీవో భవాణి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపిపి కుమ్మరగుంట ప్రసన్న, జడ్పీ వైస్ ఛైర్మన్ చిగురుపాటి ప్రసన్న ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భవావాణి మాట్లాడుతూ.. అధికారులు అవృవద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. వివిధ శాఖలకు చెందిన కొందరు అధికారులు హాజరు కాకపోవడాన్ని ఆమె తప్పు బట్టారు. ఏ శాఖ ద్వారా ఏ పథకాలు అమల్లు అవుతున్నాయో వాటి గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీ.లక్ష్మీ నరసింహం, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా మండల సాధారణ సర్వసభ సమావేశం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సాధారణ సర్వసభ సమావేశ నిర్వహించబడింది. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్ అధ్యక్షతన పలు శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ శాఖ పై సమీక్ష, గృహ నిర్మాణ శాఖ ప్రగతి పై సమీక్ష, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై సమీక్ష, మహిళా శిశు సంక్షేమ పథకాలపై సమీక్ష, రెవెన్యూ శాఖపై సమీక్ష, వైద్య, ఆరోగ్య శాఖపై సమీక్ష, నీటిపారుదల శాఖ పనులపై సమీక్ష, వెలుగు శాఖపై సమీక్ష, విద్యాశాఖపై సమీక్ష, వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా చేపడుతున్న పథకాలపై సమీక్ష, ఉద్యానవన శాఖపై సమీక్ష, త్రాగునీరు, పారిశుధ్యంపై శాఖలపై మండల స్థాయి అధికారులు పలు గ్రామాల సర్పంచులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.విజయ్ కుమార్ మాట్లాడుతూ.. పల్లెల్లో పారిశుద్ధ్యం సీజన్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్, జిల్లా పరిషత్ కోఆప్షన్ నెంబర్ అల్లా బక్ష్, వైస్ ఎంపీపీ పల్లంరెడ్డి రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ దేవసేనమ్మ, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరా మొద్దీన్, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారంపై చర్యలు తీసుకోండి



**ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డికి వినతిపత్రం**

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ అనుచితమైన పోస్టింగులు పెట్టి తమ నాయకుడు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న ప్రతిపక్ష పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై చర్యలు తీసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై విశ్వనాథ్ రెడ్డికి పార్టీ నాయకత్వం వినతి పత్రాన్ని ఇచ్చింది. పార్టీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున యాదవ్, మరి కొంతమంది నాయకులు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం స్టేషన్ వెలుపల పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ మీడియాతో మాట్లాడారు. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పట్ల సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసి అమానుషంగా పోస్టింగులు చేస్తున్న మాజీ మంత్రితో పాటు ఆయన అనుచరులపై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని పార్టీ ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. అవినీతి అక్రమ సంపాదన తమ నాయకుడికి లేదని అదంతా మాజీ ఎమ్మెల్యే కాకాణికి వర్తిస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెనుబర్తి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం పెనుబర్తి, పెద్ద చెరుకూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్వీ నాగమోహన్ మాట్లాడుతూ.. వరిలో వచ్చే కుళ్ళు తెగులు గురించి దని నివారణ చర్యల గురించి రైతులకు తెలియజేసారు. కుళ్ళు తెగులు రాకుండా ముందుగా కార్బండిజం 2గ్రాములు లేదా డైథెన్ ఎం 45 మందును 1 గ్రాము ఒక కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని, పైరు పై గమనించినట్లయితే హెక్సాకోనాజోల్ మందును 2 మిల్లి లీటర్లు లేదా ప్రొపికోనజోల్ 1 మిల్లి లీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడం వలన నివారించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శేషాద్రి, వ్యవసాయ సహాయకులు అభిలాష్, స్థానిక నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# టీబీ ప్రోగ్రామ్‌ను వంద శాతం అమలు చెయ్యాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టీబి ప్రోగ్రాంను వంద శాతం అమలు చేయాలని నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్కె ఖాదర్ వలీ తెలిపారు. బుధవారం ఏసీఎస్ఆర్ మెడికల్ కాలేజీలో కోర్ కమిటీ సమావేశంలో ఏసీఎస్ఆర్ కాలేజీ ప్రెజెంటివ్ ఎగ్జామినేషన్స్‌ని, టీబీ నోటిఫికేషన్‌ని, నారాయణ కాలేజీలో ఎన్‌టీఈపీ ప్రోగ్రాం గురించి వివిధ రకాల అంశాల గురించి చర్చించారు. ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ సహకారం రాబోయే మూడు నెలల్లో టీబి ప్రోగ్రామ్‌ను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ఓడి ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుకూలమైన వంగడాలను ఎంచుకోండి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వరి సాగు చేసే రైతులు అనుకూలమైన వరి వంగడాలను ఎంపిక చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణయ్య కోరారు. మండలంలోని పెద్దపాలెం, చెలికల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతానికి రైతు సేవ కేంద్రాల్లో రైతులు అవసరమైనటువంటి బిపిటి- 5204, కేఎన్ఎం- 1638 వరి వంగడాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, సాయి లక్ష్మి, మత్స్యశాఖ విస్తరణ అధికారి దివ్యతేజాలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గంలోని పదారుపల్లి నందు గంగమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకున్న కుర్తాళం సిద్దేశ్వరి పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామికి నెల్లూరు అయ్యప్ప గుడి సెంటర్ స్వాగతం పలికిన కాకుటూరు శ్రీహరి అనంతరం స్వామివారు గంగమ్మ తల్లిని దర్శించుకుని భక్తులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పదారు పల్లి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామిని దర్శించుకున్నారు.

## ఉత్తర క్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఇండ్ల సూర్యనారాయణ ఉత్తర కార్యక్రమం గురువారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని నివాళు లర్పించారు. సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, చింతం బాబురెడ్డి, సురేష్‌రెడ్డి, మేదరమెట్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తోడేరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తోడేరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పంట సాగు, సస్యరక్షణ, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో ఎలా పొందాలి లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సూపరింటెండింగ్ ఇంజనీర్ కోటమిట్టలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో నెల్లూరు టౌన్ డివిజన్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు చార్జీల వసూళ్లపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ వినియోగదారులు స్మార్ట్ మీటర్లపై అవగాహనను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. వాణిజ్య, పారిశ్రామిక సర్వీసులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తు స్మార్ట్ మీటర్ల దేనని స్మార్ట్ మీటర్ల వినియోగానికి వినియోగదారుల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగదారులు ఎప్పటికప్పుడు వినియోగాన్ని తెలుసుకోవచ్చుని, విద్యుత్ పొదుపు ద్వారా బిల్లులను ఆదా చేయవచ్చని తెలిపారు. అలాగే గృహ విద్యుత్ బిల్లులు తగ్గించుకునేందుకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ఇళ్లకు రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. రాయితీ పోను మిగిలిన మొత్తం బ్యాంకు ద్వారా సులభరుణం అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలన్నారు. విద్యుత్ బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని ఎక్కడా రాజీవద్దని తెలియజేశారు. సంస్థ నెల రోజులు గడువు ఇచ్చి విద్యుత్ బిల్లు కట్టమంటుందని కావున విద్యుత్ బిల్లుల వసూళ్లలో అలసత్వం ప్రదర్శించవద్దని తెలిపారు. మొండి బకాయిలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. బకాయిలు చెల్లించని వారి విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ టౌన్ నెల్లూరు ఎం.శ్రీధర్, డిప్యూటీ ఇంజనీర్లు అశోక్, సునీల్, కిరణ్, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్ సురేఖ, ఆశాలత అసిస్టెంట్ ఇంజనీర్లు విజయ్ కుమార్, లక్ష్మీనారాయణ, సుధాకర్, రమణ, సురేష్, మునిశేఖర్, విజయ్, కృష్ణవేణి జూనియర్ ఇంజనీర్లు ప్రదీప్, ఆచారి, విజయ, కామేశ్వరమ్మ, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లకు సూపరింటెండెంట్‌లుగా ఉద్యోగోన్నతి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థలో సీనియర్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తున్న వి.పద్మావతి, ఎంఎస్ఏ సిద్ధిఖిలకు సూపరింటెండెంట్‌లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ సూర్యతేజ బుధవారం ఉత్తర్వులు అందజేశారు. నూతన విధుల నిర్వహణలో మరింత మెరుగైన ప్రతిభను కనబరచాలని కమిషనర్ ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన రాళ్లపాడు రైతాంగం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రూ.5లక్షల రూపాయల సొంత నిధులతో సోమశిల నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ప్రవహించే ఉత్తర కాలువపై కల్వర్ట్ నిర్మాణ చేపడుతున్నందున రాళ్లపాడు రైతులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. గతవారం రాళ్లపాడు ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ప్రవహిస్తున్న ఉత్తర కాలవను అధికారులు మరియు రైతులు కలిసి పరిశీలించారు. కలిగిరి మండలం జిర్రావారిపాలెం వద్ద కాలువ నీటి ప్రవాహం తగ్గటానికి గల కారణాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. జిర్రావారిపాలెం రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఉత్తర కాలవపై చిన్న చిన్న పైపులతో కల్వర్టు నిర్మించుకున్నారు. ఆప్రాంతంలో కాలువలో పూడిక వలన నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతుందని అధికారులు ఎమ్మెల్యేకి వివరించారు. వెంటనే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పందిస్తూ అచ్చటి గ్రామ రైతులకు ఇబ్బంది లేకుండా కాలువ ద్వారా నీరు సక్రమంగా రాళ్లపాడు ప్రాజెక్టు చేరేందుకు సొంత నిధులు 5లక్షల రూపాయలతో మట్టిపూడిక మరియు పెద్ద పైపులతో కల్వర్టు నిర్మాణం పూర్తి చేస్తానని మాట ఇచ్చారు. అధికారులు వెంటనే పనులు ప్రారంభించి రేపు అనగా గురువారం సాయంత్రం కల్లా పనులు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. సమస్యను తెలుసుకున్న వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి రాళ్లపాడు ఆయకట్టు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

# దర్గా సమీపంలో బ్రాందీ షాపు తొలగించండి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 20లో గల కొండపోరంబోకును స్థలాన్ని గత ప్రభుత్వంలో గ్రామానికి చెందిన కల్లూరు రవీంద్రారెడ్డి అనే వ్యక్తి ఆక్రమించుకొని డాబా హెూటల్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆ ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు వ్యక్తికి మద్యం షాపును ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని అప్పగిస్తున్నారని తెలిపారు. అయితే బ్రాందీ షాపు ఏర్పాటు చేసిన సమీపంలో ముస్లింల దర్గా మసీదు హిందువుల దేవాలయం ప్రార్థన మందిరాలు ఉన్నాయని, ప్రార్థన మందిరాల వద్ద వైన్ షాపు ఏర్పాటు చేయడం సమంజసం కాదని హసనాపురం గ్రామానికి చెందిన పలువురు హిందూ ముస్లిం సోదరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఏఎస్ పేట తహసిల్దార్ శ్రీరామకృష్ణను కలుసుకొని తమ సమస్యను విన్నవించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# రీ సర్వే వల్ల.. భూమి కోల్పోయాం

## మల్లూరు గ్రామసభలో రైతులు ఆవేదన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ నిర్వహించిన రీ సర్వేలో భూమి కోల్పోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మల్లూరు గ్రామ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం రిసర్వే లో వచ్చిన భూముల సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించింది. రీ సర్వే డిప్యూటీ తాసిల్దారు శ్రీనివాసులు రైతుల నుండి సమస్యల పట్ల అర్జీలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో 30 మంది రైతులు అర్జీలు ఇచ్చారు. పీవీ కండ్రిగ, మల్లూరు, దువ్వూరు వారి పాలెం రైతులు గత ప్రభుత్వం చేసిన రీ సర్వేపై విమర్శలు చేశారు. సాగు చేసుకుంటున్న భూమిని తగ్గించి ఇచ్చారని ఇది ఎక్కడ న్యాయం అంటూ రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. అనేక అంశాల పైన సమస్యలు తెలియజేస్తూ రైతులు ఇచ్చిన అర్జీలు అధికారులు పరిశీలించారు. అప్పటి గ్రామ రెవెన్యూ అధికారులు, మండల స్థాయి భూమి కొలతల శాఖ అధికారులు రైతులను పట్టించుకోకుండా సర్వే చేసి రైతుల కొంపముంచారని రైతు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అన్ని సమస్యలను నెలరోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి సురేష్, సహాయక సర్వేయర్ అలేఖ్య, అధికార పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణం మాకొద్దు..

● ధర్నా చేస్తున్న స్థానిక మహిళలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సింహపురి హాస్పిటల్ జంక్షన్‌లో ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మహిళల బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెల్లూరు నగరంలో ఇష్టారాజ్యాంగా అధికార పార్టీ నేతల మద్యం దుకాణాలు పెడుతున్నారని తెలిపారు. అధికారపార్టీ అండతో పెట్రేగిపోతున్న బడా సిండికేట్లు ఇష్టం వచ్చిన రీతిలో షాపులను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నెల్లూరు నగరంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికే మహిళలు ఉద్యమిస్తున్నారని తెలిపారు. నెల్లూరు నగరంలో మద్యం దుకాణాలను బడా సిండికేట్లు శాసిస్తున్నాయని ఆరోపించారు. సిండికేట్‌లు నడిపే వ్యక్తులు అధికార పార్టీ నేతలే కావడంతో వారి మాట వేదంగా మారిందని చెప్పారు. మద్యం వ్యాపారం జోలికి వెళ్ళవద్దని పదేపదే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చెబుతున్న నెల్లూరులో మాత్రం ఈ మాటలను పెద్దచెవిన పెడుతున్నారని ఆరోపించారు. మాదే అధికారం అంటూ మద్యం వ్యాపారం దగ్గర్నుంచి ఇసుక వ్యాపారం వరకు ఏది చేసినా అధికార పార్టీ నేతలదేనని చెప్పారు. అధికార పార్టీ నేతలే ఉండడంతో అధికారులు కూడా చూసి ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.

# గొల్లకందుకూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని గొల్లకందుకూరులో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్, రికార్డుల తారుమారుపై అధికారులు గ్రామస్థాయిలో ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు, గ్రామ స్థాయిలో జరిగే రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులు పాల్గొని, సమస్యలకు పరిష్కారం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల రెవెన్యూ అధికారి లాజరస్, గొల్లకందుకూరు సర్పంచ్ దొరసానమ్మ, సజ్జాపురం సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ సూరేపల్లి కొండయ్య, టీడీపీ నాయకులు శివారెడ్డి, దయాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్దారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వేమయ్య, తొడేటి మురళి, నారాయణ, చింతగింజల శ్రీనివాసులు, బుజ్జిరెడ్డి, మహేంద్ర, అశోక్, గుడి మస్తానయ్య, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, నరేష్, అయ్యప్ప, రాముడు, దినేష్, టి.ప్రసాద్, వెంకటేష్, బి.సుధాకర్, ప్రసాద్, నరసయ్య, పాశం గోపాలయ్య, యరగల క్రిష్టయ్య, హాజరత్తయ్య, పెంచలయ్య, పోలయ్య, తిరుపతయ్య, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో కాలనీలో నివసిస్తున్న పేద ప్రజలకు ప్రభుత్వం సీఎం ఏవైల కింద కొంత మందిని లబ్ధిదారులుగా తీసుకొని గతంలో కాలనీలు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే కొన్ని కారణాల వలన మధ్యలోనే ఆ కాలనీలు ఆగిపోవడం జరిగిందని డీఈ సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం కావలి రూరల్ మండల పరిధిలోని సిరిపురం పంచాయతీలోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కాలనీలను పరిశీలించి అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. 2017-18 సంవత్సరాలు లబ్ధిదారులకు మంజూరైన 15 కాలనీలకు సంబంధించిన లబ్ధిదారులతో మాట్లాడి వారికి అవగాహన కల్పించి మంజూరైన కాలనీలను ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని, తిరిగి వాటిని పూర్తి చేసుకోవాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.విజయకుమార్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పి.లలిత వర్క్ ఇన్స్‌ఫెక్టర్ పి.శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో గ్రామసభలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని దేవరపాలెం, కొమ్మరపూడి, కందమూరు, పాత వెల్లంటి గ్రామాలలో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించారు. సామాజిక తనిఖీలో వెలువడిన వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఉపాధిహామీ జాబ్‌కార్డు ఉన్న వారందరికీ వంద రోజులు పని దినాలు కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. కొత్తగా జాబ్ కార్డు కావాల్సినవారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే జాబ్‌కార్డు మంజూరు చేస్తామని జాతీయ మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండలం ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, దేవరపాలెం, కొమ్మరపూడి, పాత వెల్లంటి, కందుమూరు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో మండల రెవెన్యూ అధికారులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ చిమ్మిలి శ్రీహరి నాయుడు అధ్యక్షతన గ్రామ రీ సర్వే రెవెన్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రెవెన్యూ అధికారి పి. శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కొత్తపల్లి గ్రామంలో జరిగిన రిసర్వేలో రైతులకు ల్యాండ్‌కు సంబంధించిన పేర్లు తప్పుగా నమోదయి ఉన్న, కొలతలు ఏమైనా తేడాలు ఉన్నా, మరి ఇంకేమైనా భూమి సమస్యలు ఉన్నట్లయితే ఈ గ్రామసభ ద్వారా భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటిని 15 రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరసయ్య, మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి రాజేష్, వీఆర్వో, రైతులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం కార్యక్రమంపై ఆర్డీఓ సమీక్ష



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరంలో ఈనెల 28వ తేదీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమం నిర్వహించనున్నారు. భాగంగా ఆత్మకూరు ఆర్డీవో పావని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి కార్యక్రమానికి అనువైన స్థలాన్ని ఆమె పరిశీలించారు. కావలసిన ఏర్పాట్లపై ఆమె అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.

## వేములపాటి అజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ టిడ్కో (ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్) చైర్మన్‌గా వేములపాటి అజయ్ కుమార్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలువాయి మండలం జనసేనపార్టీ నాయకులు మండల అధ్యక్షుడు పెరంకొండ మనోహర్, సుసర్ల శ్రీహరి, గ్రంధి సురేష్, మాలే హరిప్రసాద్, నరేష్ వేములపాటి అజయ్ కుమార్‌ని వారి చాంబర్లో కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేములపాటి అజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడ్కో చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత బుధవారం విజయవాడలోని టీడ్కో కార్యాలయం నందు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్ పేట మండలం జనసేన పార్టీకన్వీనర్ సయ్యద్ అక్బర్ బాష మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ అక్బర్ బాషా వేములపాటి అజయ్ కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు హరి, భానుచంద్ర, యూ.శ్రీనివాసులు, చంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## గండిపాళెంలో నట్టల నివారణ కార్యక్రమం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం గ్రామంలో బుధవారం నట్టల నివారణ కార్యక్రమం చేపట్టినట్లు పశు వైద్యాధికారి అనూష పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 1500 జీవాలకు ఈ మందు తాపించినట్లు ఆమె తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున జీవాల దొడ్లు శుభ్రంగా ఉంచ కోవడంతోపాటు ఎప్పటికప్పుడు వ్యాధినిరోధక టీకాలు వేయించుకోవాలని ఆమె యజమానులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో సీసీ రోడ్లకు 9కోట్ల రూపాయల నిధులు

▸ పండ్లతోటలు పెంచాలి ▸ మండలానికి 1000 ఇంకుడుగుంటలు ▸ డ్వామా పీడీ గంగాభవాని

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా సిమెంటురోడ్ల నిర్మాణానికి 9కోట్ల రూపాయలు నిధులు మంజూర య్యాయని, మండలానికి 1000 ఇంకుడుగుంటలు మంజూరయ్యాయని, పశువుల షెడ్లు, పండ్లతోటల పెంపకానికి కూడా అవకాశం ఉందని నెల్లూరు జిల్లా నీటినిర్వహణాసంస్థ (డ్వామా) ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.గంగాభవాని వెల్లడించారు. బుధవారం ఆత్మకూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఆరుమండలాల ఉపాధిహామీ సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. గురువారం నుండి అన్ని గ్రామాల్లో 9800మంది కూలీలు ఉపాధిహామీపథకం పనులు చేయాలని, సోమవారం నుండి 18వేలమంది కూలీలు పనిచేయాలని ఆమె లక్ష్యంగా నిర్ణయించారు. కూలీల వేతనాల ఆధారంగా మెటీరియల్ కాంపో నెండ్ పనులు మంజూరు చేస్తామని పీడీ పేర్కొన్నారు. ప్రతిపంచాయతీకి 100నుండి 150మంది పనులు చేయాలన్నారు. జలశక్తిఅభియాన్‌లో భాగంగా వ్యక్తిగత ఆస్థులపెంపకంలో భాగంగా మండలానికి 100వంతున ఇంకుడుగుంటల నిర్మాణాలకు ప్రతిపాదిస్తున్నామని ఆమె వివరించారు. ప్రభుత్వసంస్థల భవనాల్లో రూఫ్‌టాప్‌హార్వెస్టింగ్ నిర్మాణాలను మండలానికి 20వంతున ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రైతుల పొలాల్లో ఫారం ఫాండ్స్ నిర్మాణాలు అధికసంఖ్యలో సిద్ధం చేసి పనులు మొదలుపెట్టాలని ఆమె తెలిపారు. వ్యక్తిగత ఆస్తుల పెంపకంలోభాగంగా ఆత్మకూరు నియోజక వర్గంలోని ఆరుమండలాల్లో మండలానికి 5వంతున పశువులషెట్లు మంజూరు చేశామని, రైతులు త్వరితగతిన పూర్తిచేసుకుంటే త్వరగా బిల్లులు మంజూరు చేస్తామని గంగాభవాని పేర్కొన్నారు.నియోజకవర్గంలో రైతులు



ఉపాధిహామీపథకం ద్వారా పండ్లతోటల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. రైతులు పశువులకోసం గడ్డిపెంపకం పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆత్మకూరు క్లస్టర్ సహాయసంచాలకులు ఎం.శంకరనారాయణ మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని ఉపాధి హామీ పథకంలోని అన్నివిభాగాల్లో ప్రగతిపథంలోకి తీసుకెళ్ళడానికి సిబ్బంది శ్రద్ధతో కృషిచేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించుకునే వారికి రెండువిడతలుగా 90రోజుల పనిదినాలకు తగిన వేతనాలను చెల్లిస్తామన్నారు. ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్ధేశించిన అన్ని అంశాలను సూచనలను సిబ్బంది తప్పకుండా పాటించి పథకాన్ని సద్వినియోగం చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఆత్మకూరు మండల ఏపివో ఎం.శిరీషా, అన్నిమండలాల ఏపివోలు, ఈసీలు, టిఏలు, బిఎఫ్‌టిలు, క్షేత్రసహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కోగృహ సముదాయంలో పోలీస్‌కార్డెన్ సెర్చ్ ఆపరేషన్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో నెల్లూరు –ముంబై జాతీయ రహదారిపై నెల్లూరుపాళెం సమీపంలో ఉన్న టిడ్కోగృహ సముదాయంలో బుధవారం పోలీసులు కార్డెన్‌సెర్చ్‌ఆపరేషన్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆత్మకూరు, సంగం సిఐలు గంగాధరమ్, వేమారెడ్డిలు, డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు, పోలీస్‌సిబ్బంది పెద్దఎత్తున ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. సముదాయంలోని అన్ని గృహాల్లో వారు పరిశీలించారు. సముదాయం ప్రాంగణంలో నిశితంగా పరిశీలించారు. ఇక్కడ ఎవరైనా అనునాస్పదంగా సంచరిస్తున్నారా, అలాంటి వారి సరైన పత్రాలు లేని వాహనాలున్నాయా అని వారు ఇంటింటికెళ్ళ వివరాలడుగుతూ సెర్చ్‌ఆపరేషన్ నిర్వహించారు. తెల్లవారుఝామునుండే పోలీస్‌లు అధికంగా టిడ్కో సముదాయాన్ని చుట్టుముట్టడంతో అక్కడివారు తొలుత ఆందోళనకు గురైనా విషయం తెలుసుకొని పోలీసులకు సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్‌ఐలు షేక్ జిలానీ, ఎస్.సాయిప్రసాద్, డివిజన్‌లోని అన్ని మండలాల ఎస్‌ఐలు, అధికసంఖ్యలో పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు 'కంచి' ట్రస్ట్ ఆర్థికసాయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన నాలుగు కుటుంబాలవారికి 10వేల రూపాయలవంతున 40వేల రూపాయలను శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ప్రతినిధులు బుధవారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజికసేవా కార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నారు. దాంతోపాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్థం ఒక శవయాత్రారథాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేలరూనాయల వంతున ఆర్థికసాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు,10వేలరూపాయల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతలత్రాగునీటి అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 1వవార్డుకు చెందిన అల్లూరు రమణయ్య, 5వవార్డుకు చెందిన పసుపులేటి పెదపెంచలయ్య,



14వవార్డుకు చెందిన బండ చౌడమ్మ, 23వవార్డుకు చెందిన యాకశిరి నారాయణమ్మ కుటుంబాలను పరమేశ్వరరెడ్డి ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, అచ్చోలు నారశింహారెడ్డిలు పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయలవంతున 40వేలరూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్ద్ర హదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజికసేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. శుక్రవారం సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంఓకి జన్మదిన శుభాకాంక్షలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఏరియా వైద్యశాలలో ఎంతోమంది నిరుపేదలకు వైద్యం చేస్తూ చేపిస్తూ.. విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రమీల కుమారి జన్మదిన సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఉన్నత అధికారాలు చేపట్టి ఇంకా వైద్య సేవలు విస్తరింప చేసి పేద ప్రజలకు అండగా నిలవాలని కావలి పట్టణ ప్రజలు ప్రజా ప్రతినిధులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జగన్ మెడికల్స్, మరియు పాత్రికేయులు సాయి బ్రహ్మ, కాకతీయ స్కూల్ యాజమాన్యం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మత్తు పనులను పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నగర పాలక సంస్థ పరిధిలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను కమిషనర్ సూర్యతేజ బుధవారం పర్యవేక్షించారు. స్థానిక ముత్తుకూరు రోడ్డు కూడలి ప్రాంతాములో యుద్ధప్రాతిపదికన భారీ యంత్రాలతో జరుగుతున్న ప్యాచ్ వర్క్ పనులను వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నగర వ్యాప్తంగా అన్ని డివిజనుల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈ రహంతు జానీ, డీఈఈ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రానికి పెన్సింగ్ మెస్ వితరణ

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రానికి కావలి ఉషా నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ ఉషా సతీష్ 30వేల రూపాయలు విలువచేసే పెన్సింగ్ మెస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రిరావు మాట్లాడుతూ.. ఆదరణకేంద్రం ప్రహరీ లేక మతిస్థిమితం లేని వారితో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న డాక్టర్ ఉషా సతీష్ పెద్దమనసుతో సహాయం చేశారని, ప్రతినెలా పదివేల రూపాయలు విలువ చేసే బియ్యం గత సంవత్సర కాలంగా అంజేసి అనాథలకు కడుపునిండా భోజనం అందజేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## హసనాపురంలో రెవెన్యూ సదస్సు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామంలో బుధవారం తహసిల్దార్ శ్రీ రామకృష్ణ అధ్యక్షతన రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన రీ సర్వే సమయంలో తప్పిదాలపై గ్రామస్తుల నుండి అర్జీలు స్వీకరించారు. అలాగే పలు రెవిన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు, రమేష్ నాయుడు, రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించిన ఊటుకూరు నాగార్జున

**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ 13వ డివిజన్‌లో పార్కుకు అడ్డంగా టీడీపీ వాళ్ళు ఏర్పాటు చేయబోయిన అక్రమ నిర్మాణం గురించి టీడీపీ వాళ్ళ కుట్రలను బహిర్గతం చేసిన 13వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున. నెల్లూరు 13వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ వాళ్ళు ఏర్పాటు చేయబోయిన అక్రమ నిర్మాణం గురించి ప్రశ్నించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై ఉచ్చి భువనేశ్వర ప్రసాద్ మాటలాడడంపై మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నేతలు 13వ డివిజన్‌లో రాజకీయ విద్వేషాలు రేపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 13వ డివిజన్లో తెలుగుదేశం పార్టీకి నాయకులు కరువై.. వేరే డివిజన్ నుంచి నాయకులను అరువు తెచ్చుకొని మాట్లాడించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. టీడీపీ నాయకులు ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ ప్రెస్ మీట్ పెట్టి 13వ డివిజన్ యొక్క



వాస్తవ పరిస్థితులు తెలుసుకొని మాట్లాడుంటే బాగుండేది అన్నారు. 13వ డివిజన్‌లోని గ్యాస్ గోడౌన్ పార్క్ వద్ద తెలుగుదేశం పార్టీ నేతలు చేస్తున్న అక్రమ నిర్మాణంపై ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తాము కలిసి కమిషనర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లిన తర్వాత.. తెలుగుదేశం పార్టీ నాయకులు అర్ధాంతరంగా అక్కడ గోతులను పూడ్చివేసి జెండా దిమ్మె నిర్మాణం కోసం.. పనులు చెప్పడం.. జరిగిందన్నారు. జెండా దిమ్మె నిర్మాణం కోసమే అయితే పెద్ద ఎత్తున గోతులు తీసి, అర్ధరాత్రి నిర్మాణం సాగిస్తారా.. తెలుగుదేశం పార్టీ దీనికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మంత్రి నారాయణ నెల్లూరు సిటీని హై ఫై సిటీగా మారుస్తానని చెప్పి.. నేడు లిక్కర్ సిటీగా మార్చేశాడని అన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తే బాగుంటుందన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు శంకర్ రెడ్డి, శేషు, మురళి, లక్ష్మయ్య, నీలిమ్ కుమార్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు కోఆర్డినేటర్‌కి ఘనంగా వీడ్కోలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి క్లస్టర్ పరిధిలో ఉన్నటువంటి 6మండలాలలో కోఆర్డినేటర్‌గా పనిచేయుచున్న మధుసూదన్ రావు బదిలీలు జరిగాయి. నూతనంగా ఈజీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లకు స్వాగతం పలుకుతూ, అలాగే ప్రస్తుతం పనిచేసి బదిలీపై వెళుతున్న జి.మధుసూదన్ రావుకి సిబ్బంది వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలైన బోగోలు, దగదత్తి కావలి, జలదంకి, కలిగిరి, కొండాపురం మండలాలకు సంబంధించిన సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారికి శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గతంలో పనిచేసిన మధుసూదన్‌రావు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొని ప్రజలకు సేవచేసి ఉన్నత అధికారులు మనను పొందారని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు కూడా ఇంకా ఉన్నత పదవులు ఉండాలని ప్రజలకు మంచి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల్లో ఏపీఎంలు, సీసీలు, ఆరుగురు అకౌంటెంట్లు, ఇద్దరు ఎల్సీసీలు, శ్రీనిధి మేనేజర్, పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన ఆరోగ్య అధికారి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య స్థానిక అల్లీపురంలోని డంపింగ్ యార్డును ఫిర్యాదు మేరకు బుధవారం పరిశీలించారు. యార్డు లోపల వరకు చెత్త సేకరణ వాహనాలు వెళ్లకుండా గేటు సమీపంలోనే వ్యర్థాలు వేస్తున్నది గమనించి, ఇలాంటి విధానం సరికాదని సిబ్బందిని హెచ్చరించారు. అదేవిధంగా తడి పొడి చెత్తను తప్పనిసరిగా విడివిడిగా సేకరించి డంపింగ్ కూడా విడివిడిగా చేయాలని ఆదేశించారు. కార్యాలయంలోని సంబంధిత విభాగం అధికారులకు తెలియజేశారు. అనంతరం డంపింగ్ యార్డు పక్కన నిర్మించిన స్క్రాప్ షెడ్‌ను పరిశీలించి, వారు నగరపాలక సంస్థ ద్వారా ట్రేడ్ లైసెన్సు పొందారా లేదా విచారించారు. ఈ కార్యమంలో సంబంధిత శానిటరీ సూపర్వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పొదలకూరు పూర్వపు తహసీల్దార్ సస్పెండ్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పూర్వపు తహసీల్దారు వీరవసంతరావు సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మరుపూరు గ్రామంలో నకిలీ పట్టాలు సృష్టించి ఊళ్లో లేని వారి పేరుతో భూముల నమోదు, ఆదాయపు పన్ను కట్టేవారికి భూస్వాములకు కోటీశ్వరులకు ప్రభుత్వ భూముల ధారాదత్తం చేయడం ఇదే తరహాలో పులికల్లులో 40ఎకరాలు, ప్రభగిరిపట్నంలో 28 ఎకరాలకు దొంగ పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూముల స్వాహా చేశారని అభియోగంతో దర్యాప్తు చేయగా నిజమని తేలడంతో సస్పెండ్ వేటు పడింది. ప్రస్తుతం ఆయన ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం తహసీల్దారుగా విధులు నిర్వర్తిస్తున్నారు.

## కమిషనర్‌ను కలిసిన అదనపు కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా మంగళవారం బాధితుల స్వీకరించిన వైఓ నందన్ బుధవారం కమిషనర్ సూర్య తేజాను కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు ఆయన పూల మొక్కను బహుకరించారు.

సూర్య www.suryaa.com



రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, చేజర్ల, మనుబోలు, కొడవలూరు, బుచ్చి, కోవూరులలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1, LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు. సెల్: 9000 118811, 9966 49 71 49

ఈనెల 28న అనంతసాగరంలో..

## ప్రజాసమస్యల పరిష్కార వేదిక

▶ అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి : కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఈనెల 28న అనంతసాగరం మండల కేంద్రంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి పాల్గొంటున్న ఈ ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని కలెక్టర్ చెప్పారు. మండలస్థాయిలో ఎంపిడివో, తహశీల్దార్ ఈ విషయమై ముమ్మరంగా ప్రచారం కల్పించాలని, పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అన్నిశాఖల అధికారులు విధిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## గండిపాళెంలో 12 అడుగుల నీటి నిల్వ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయం నీటిమట్టం 12 అడుగులకు చేరినట్లు జలవనరుల శాఖ డీఈ కె.చంద్రమౌళి బుధవార తెలిపారు. జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 35 అడుగులు కాగా ఇటీవల కురిసిన వర్షాలకు జలాశయం పైతట్టు ప్రాంతాల నుంచి వస్తున్న వరద కారణంగా 4 అడుగులు ఉన్న నీటిమట్టం 12 అడుగులకు చేరిందన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సబ్ రిజిస్ట్రార్

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను బుధవారం ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సబ్ రిజిస్ట్రార్ కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతుల ఇబ్బందులను గుర్తిస్తూ వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

